మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 3 మార్చి 2024 పేజీలు 8

# నాగర్ కర్నూల్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా భరత్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానానికి బిజెపి అభ్యర్థిగా పోతుగంటి భరత్ ను ఎంపిక చేశారు. టిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు ఇటీవల ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపిలో చేరిన విషయం తెలిసిందే. రాజకీయంగా ఎంతో అనుభవం కలిగిన రాములు తన కుమారునికి ఎంపి గా పోటీ చేసేందుకు బిజెపికి చేసిన అభ్యర్థన మేరకు భరత్ అభ్యర్థిత్వం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అచ్చంపేట ,కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్లలో భరత్ అభ్యర్థితో పట్ల హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాములు సిటింగ్ ఎంపి గా ఉన్నారు. రెండుసార్లు జడ్పీ చైర్మన్ కోసం తీవ్ర ప్రయత్నం చేసిన భరత్ రాజకీయాల కారణంగా ఆ పదవిని పొందలేకపోయారు. నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ భరత్ జడ్పీ చైర్మన్ కాకుండా అడ్డుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాములు పార్టీ మారడం వెంటనే బిజెపి అభ్యర్థిగా భరత్ ఎంపిక కావడం చక చక జరిగిపోయాయి.

### పాలమూరు నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

# 6వ తేదీన సీఎం రాక

### ఏర్పాట్లు పరిశీలిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే లోక్సభ ఎన్నికలు నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావం పూరించనుంది. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల ఆరో తేదీన మహబూబ్‌నగర్‌కు రానున్నారు. ముఖ్యమంత్రి పర్యటన అధికారికంగా ఖరారు అయినప్పటికిని కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడినుంటే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా దీవెన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించి సభను విజయవంతం చేసేందుకు డిసిసి నాయకులు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి హెూదాలో ఉమ్మడి జిల్లాలోని సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్లో పర్యటించిన అనంతరం రెండోసారి మహబూబ్నగర్ కు రాను ఉండడంతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ముఖ్యంగా కొడంగల్- నారాయణపేట ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ తో పాటు ప్రణాళిక బద్ధంగా చేపట్టబోయే పనులకు వాగ్దానం చేసే అవకాశం ఉందని పార్టీ నాయకులు భావిస్తున్నారు. నారాయణపేట ,మక్తల్, దేవరకద్ర, జడ్చర్ల, షాద్నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీలు సీఎం సభ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలను ప్రజలను బహిరంగ సభకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి చేపట్టిన న్యాయ యాత్ర లో భాగంగా ముఖ్యమంత్రి ఇక్కడికి రానున్నారు. పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరు కలిసి హైదరాబాద్లోని సీఎం నివాసానికి వెళ్లి మహబూబ్నగర్ రావాల్సిందిగా ఆహ్వానించారు. మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్ తదితరులు సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

## పెనాల్టీ పై 90 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి - కమిషనర్

### ఇంటి పన్ను బకాయి పెనాల్టీ పై 90 శాతం రాయితీ ప్రకటించిన ప్రభుత్వం




**ఐజ మేజర్ న్యూస్ :** జోగుళాంబ గద్వాల్ జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో ఆస్తిపన్ను బకాయిదారులు పెనాల్టీ పై 90 శాతం రాయితీ తో ఇంటి పన్నులు చెల్లించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ సత్యబాబు పట్టణ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను బకాయిపై పెనాల్టీ లో 90 శాతం మాఫీతో పన్నులు వసూలు చేయాలనీ ఆదేశాలు జారీ చేసిందని, పట్టణ పరిధిలో మొత్తం 604 ఇండ్లకు గాను బకాయి రూ" 52,40,317/- లక్షలు కాగా ఇట్టి బకాయి పై పెనాల్టీ రూ "23,05,474/- లక్షలు ఉంది. ఇట్టి పెనాల్టీ పై 90 శాతం రాయితీ అనగా రూ" 20,74927/- రాయితీ లభిస్తుంది అని తెలిపారు. రాయితీ పోను మొత్తం వసూలు చేయాల్సిన బకాయి రూ" 31,65,390 లక్షల వసూలు చేయాల్సి ఉందని కమిషనర్ తెలిపారు.కావున పట్టణ ప్రజలు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని ఈ నెల 31 వ తేదీ వరకు మీ యొక్క పన్నులు చెల్లించి రాయితీని వినియోగించుకోవాలని సూచించారు. పట్టణ పరిధిలో %ంఎ% కాలనీ లో మల్దకల్ తన ఇంటికి సంబందించి రూ "16,369/- ఉండగా రాయితీ తో 8,963/-చెల్లించి రాయితీ ని సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ లక్ష్మన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీ విజయ్, బిల్ కలెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు

### - జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ తెలిపారు. శనివారం గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసారు. కేంద్రంలో సీసీ కెమెరాలు, వసతులు, పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు అధికారులు వివరించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 369 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హృదయ్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్, చీఫ్ ఎగ్జామినర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వీడాలి



**మక్తల్, మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. ప్రతీ గ్రామ పంచాయతీలో సోమవారం నుంచి కూలీల సంఖ్య వంద మందికి మించి ఉండాలని సూచించారు. శనివారం మక్తల్ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనుల పై పంచాయతీ కార్యదర్శులు, ఏపీఓ, టీ.ఏ. లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూలీలకు ఇచ్చే డబ్బులు పెండింగ్ లో పెట్టకుండా చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతుందన్నారు. గ్రామాల వారిగా ఉపాధి పనులకు ఎంత మంది కూలీలు వస్తున్నారనే విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. చాలా గ్రామాల్లో 50 నుంచి 70 మందికి పైబడి కూలీలు రాక పోవడానికి కారణాలు ఏమిటని పంచాయతీ కార్యదర్శులను ఆయన ప్రశ్నించారు. జాతరలు, పెళ్లిళ్ల ఉండటం వల్ల కూలీలు పనులకు రావడంలేదని కార్యదర్శులు కలెక్టర్ కు తెలిపారు. ఈ నెల 4 నుంచి అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచి ఉపాధి పనులను నాణ్యతతో చేయించాలని కలెక్టర్ సూచించారు. మస్టర్లను సక్రమంగా నిర్వహించి, కూలీలకు డబ్బు చెల్లింపులు పెండింగ్ లో పెట్టరాదన్నారు. ఎంతమంది కూలీలు వస్తే అంతమంది హాజరును నమోదు చేసి ఏపీవోకు సమాచారం ఇవ్వాలన్నారు. గత వారం వచ్చిన కూలీల సంఖ్య కంటే వచ్చే వారం ఆ సంఖ్యను పది శాతం పెంచి పనులు చేయించాలని సూచించారు. 220 కంటే తక్కువ వేజ్ ఉంటే పంచాయతీ కార్యదర్శులు సరిగ్గా పనిచేయడం లేదనేది స్పష్టమవుతుందని ఆయన తెలిపారు. వర్క్ సైట్ కి వార్డ్ అండ్ వాచ్ ఉండాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో సీ సీ రోడ్లు ఏ ఏ గ్రామాలలో వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మక్తల్ మండలంలో 800 మస్టర్లు మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ట్యాంకర్ల పేమెంట్ ను పూర్తిగా చెల్లించాలని ఆదేశించారు. చెప్పేవాళ్లు ఎక్కువయ్యారని, చేసేవాళ్లే తక్కువ ఉన్నారని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో పిలిస్తే వంద మంది కూలీలు వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శుల పనితనం ఉండాలని ఆయన తెలిపారు. మల్టీ ఫుల్ పనులు సిద్ద%శీ% చేసుకోవాలని సూచించారు. కూలీలకు డబ్బులు చెల్లించే విషయంలో బి పి ఎం ఆలస్యం చేస్తున్నారని, పింఛన్లను పంపిణీ చేసిన తర్వాతే ఉపాధి కూలీల డబ్బులు చెల్లిస్తామని బిపిఎంలు తేల్చి చెబుతున్నారని పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ బిపిఎం లతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోకు సూచించారు. నది తీర గ్రామాలలో ఉపాధి పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు నెలల నుంచి ట్యాంకర్ల పేమెంట్లు చెల్లించారా ,? లేదా అని ప్రశ్నించారు. కూలీల బిల్లులు గాని ట్యా%శీ%కర్ల బిల్లులు గాని పెండింగ్ లో లేనట్లు చూసుకోవాలన్నారు. గ్రామాల వారిగా జాబ్ కార్డులు ఎన్ని ఉన్నాయని కార్యదర్శులు అడిగారు. ఇకపై ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య తో పాటు నాణ్యతను కూడా పెంచాలని, పనితీరు మెరుగు పర్చుకోకపోతే శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గోవిందరాజు, ఉపాధి ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సడే రామంజమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేటకు చెందిన పవన్ కుమార్ మాతృమూర్తి సడే రామంజమ్మ పార్థివ దేహానికి మాజీ మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, సీనియర్ నాయకులు నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, పాల సతీష్ ఉన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు

**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్నగర్ టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ కాడం.శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఈనెల 6 వ తేదీలోపు www.tsstudycircle.com.in ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, ప్రవేశ పరీక్షలో అభ్యర్థులకు ఉచిత వసతి శిక్షణ తోపాటు స్టడీ మెటీరియల్ అందజేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండలకేంద్రంలోని ఏటీఆర్ ఉన్నతపాఠశాల 2024-24 అకడమిక్ ఇయర్ 9 వ బ్యాచ్ పదవతరగతి వీడుకోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ పాల్గొని విద్యార్థులకు చక్కని సందేశాన్ని ఇచ్చారు.విద్యార్థులు చెడుఅలవాట్లకు లోనుకాకుండా, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడకుండా చక్కని క్రమ శిక్షణనూ అలవర్చు కొని పాఠశాలకు,తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తేవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి. వాగ్దేవికాలేజ్ కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి. మాట్లాడుతూ పదవతరగతిలో పది పాయింట్లు సాధించే విద్యార్థులకు చెరో పదివేల రూపాయలు . తిరుపతి వెళ్ళిరావడానికి ఫ్లయిట్ టికెట్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రైవేట్స్కూల్అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ ,టౌన్ ప్రెసిడెంట్ మాధవి,ట్రస్మా సభ్యులు రాములు, మల్లికార్జున్, హరినాథ్ గౌడ్, సురేందర్ గౌడ్, మోనచంద్, శ్రీనివాసులు, అథాహర్, అంబాజీ, మీనాక్షి, వాగ్దేవి శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయబృదం మరియు విద్యార్థులు పాల్గున్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయండి డాక్టర్ బిక్కు నాయక్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** నేడు జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని డాక్టర్ బిక్కు నాయక్ ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన ర్యాలీని మరియు సిబ్బందికి సమావేశం నిర్వహించి ఉప్పునుంతల మండలంలోని జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలు 2942 మందికి పోలియో చుక్కలు వేయాలని మిగిలిన వారికి సోమవారం మరియు మంగళవారం ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలని వారు సూచించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ లీల క్లస్టర్ సిబ్బంది సిహెచ్ఓ అశోక్ ప్రసాద్ ఓ శ్రీను మరియు మధు నాయక్ ,ప్రభావతి ,జోన్స్ ఫార్మసిస్ట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టర్ కాంగ్రెస్ కార్యకర్తల మదిలో కలవరం



**- పార్టీలో మునుపెన్నడూ లేని పరిణామాలు**
**- పొజిషన్ లోనే, అపోజిషన్ ఉందా?**
**- తమ నాయకుడి కోసం ఎత్తిన గొంతులు మూగబోతున్నాయా ?**
**- కార్యకర్తలకు అభయ హస్తం ఇచ్చేది ఎవరు ?**
**- ఆదిపత్య పోరు కోసమే చేరికలా?**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీని దూషించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుండడంతో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి , తమ నాయకుడి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కట్టర్ కార్యకర్తల మదిలో కలవరం మొదలైంది. డాక్టర్ జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా పదవి చేపట్టిన తరువాతే బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దీంతో పార్టీలో మునుపెన్నడూ లేని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 2014 నుంచి దాదాపు 10 సంవత్సరాలు తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లలో అటు రాష్ట్రంలోనూ ఇటు నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సంబరాలు జరుపుకున్నారు. వనపర్తి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ టికెట్ తెచ్చుకోగా, అక్కడి నుంచి మొదలైన రాజకీయం పరిణామాల వల్ల గత మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి కట్టర్ కార్యకర్తలు అందరూ కూడా అటు చిన్నారెడ్డికి ఇటు మేఘా రెడ్డికి మధ్యలో అయోమయంలో పడిపోయారు . అసెంబ్లీ ఎన్నికల ముందు అంత సర్దుకున్నట్టే కనిపించిన లోలోపలే ఎవరి దారిన వారు వెళ్తున్నట్టుగా కొందరు అభిప్రాయపడ్డారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తూడి మేఘా రెడ్డి ఘన విజయం సాధించిన రోజున వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో మేఘారెడ్డి నవంబర్ 30వ తేదీ వరకు మనతో ఉన్న వారే మన కార్యకర్తలని, ఇక వేరే వారిని పార్టీలో చేర్చుకోబోమని తేల్చి చెప్పారు. ఇది ఒక మంత్రిపై సామాన్యుడి విజయమని నా వెన్నంటి ఉండి నన్ను నడిపించిన కార్యకర్తలు, నన్ను నమ్మి నాకు ఓట్లు వేసిన నియోజకవర్గం ప్రజలను గుండెలో పెట్టి చూసుకుంటానని అన్నారు. ఇదిలా ఉండగా ఇటీవలే మాజీ మంత్రి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి కి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా పదవి రావడంతో సీన్ అంతా రివర్స్ అయిపోయింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను దూషించిన వారిని చిన్నారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నాడని కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని ప్రశ్నిస్తూ, పది సంవత్సరాలుగా అధికారంలో లేక ఎన్నో అవమానాలు భరించి, ఎన్నో బాధలను దిగమింగి పార్టీ కోసమే నిలబడి ఉన్న మాకు, ఈరోజు మాపై సవాళ్లు విసిరిన వారిని మన పార్టీలోకి తీసుకురావడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకే పార్టీలో రెండు నాయకత్వాలు కావడం, అందులోనూ రెండు దారులు వేరు వేరు అవ్వడంతో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు చాలా అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించాలని కార్యకర్తలు వాపోతున్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని ఇప్పుడు చిన్నారెడ్డి పార్టీలోకి తీసుకురావాలని చూడడం ఏంటని అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు ఆదిపత్య పోరు కోసమేనని ఇరు వర్గాల కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ కండువా రాజకీయాలు ఇంతటితో ఆపివేసి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలు, పార్టీ పై ఎంతో నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ఓటరు దేవుళ్ళ కోసం పాటుపడాలని కోరారు.

## పై స్థాయి నాయకుల తీరుతో కాంగ్రెస్ పార్టీ యొక్క ఐక్యతను దెబ్బతీయవద్దు

**- ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి**





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాయకుడు సత్యశిలా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాడల పర్వతాలు మాట్లాడుతూ గ్రామాలలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కు తెలియకుండా ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే సహించబోమని, దానికి వ్యతిరేకంగా నియోజక వర్గ ఓటర్లు ప్రజలతో కలిసి 50 వేల మందితో గాంధీభవన్ కి వెళ్లి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని, కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిగా భావించామని, మమ్మల్ని బాధ పెడితే రాబోయే పరిణామాలను తట్టుకోలేరని హెచ్చరించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల నాయకుల మనోభావాలను దెబ్బతినకుండా చూడాలి.పదేళ్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని చూసిన భారాస నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ముప్పు తిప్పలు పెట్టారు. ఐనా కాంగ్రెస్ పార్టీ నీ కాపాడుకునేందుకు పదేళ్లుగా ఎన్నో ఇబ్బందులకు గురవుతూ పార్టీ కోసమే పనిచేసిన నాయకులను నేడు కొందరు సీనియర్ నాయకులు విస్మరించడం విడ్డూరంగా ఉంది.కరుడ గట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాదని ప్రతిపక్షాల పార్టీలకు చెందిన వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేదే లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన, కొందరు నాయకులు మాత్రం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం పెడచెవిన పెట్టడం పార్టీకి మంచిది కాదు.అధికారం ఉంటేనే పార్టీ గుర్తుకు వస్తుందా.2018 ఎన్నికల తర్వాత, పార్టీని, ఏళ్లుగా నమ్ముకున్న క్యాడర్ కోటను బిఆర్ఎస్ కోళ్లగొడుతుంటే.. ఆనాడు కనీసం మాట్లాడ లేదు.సర్పంచ్, ఎంపిటిసి, కౌన్సిలర్ ఎన్నికల సమయంలో ఏ ఒక్కరి గెలుపు కోసం పని చేశారు మీరు.నేడు పార్టీ అధికారం లోకి వచ్చింది, పదవి తెచ్చుకున్నానని.కాంగ్రెస్ పార్టీ నీ గతంలో తులానాడిన వారిని అక్కున చేర్చుకుంటున్నారు నిజాయితీగా పార్టీని నమ్ముకుని ఉన్న వారిని చులకన చేయటం కోసమేనా విలువల గురించి మాట్లాడే మీరు క్రమ శిక్షణ తప్పటం అమోధాయోగం కాదు.క్రమశిక్షణకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీలో నేడు కొందరు కలుపు మొక్కల్ల తయారయ్యారు.ప్రతిపక్ష పార్టీల నాయకులను కలుపుకుపోయే వారిపై రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడిగా మారింది. వనపర్తి నియోజకవర్గం లోని ప్రతిపక్షాల పరిస్థితి చిన్నారెడ్డి కి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ రావడం పట్ల ప్రతిపక్షాలు బాణసంచా కాలుస్తూ పండగ చేసుకోవడంలో ఆంతర్యం ఏమిటి?. లోపాయికారిక సంబంధాలను తెంచుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటూ ప్రతిపక్షాల పాట పాడే నాయకులను గుర్తించి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించేందుకు కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలను కాదని ప్రతిపక్ష పార్టీల నాయకులకు కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి గత బిఆర్ఎస్ పాలనలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి ప్రజలను ఇబ్బంది పెట్టిన కొందరు వారి మనగడ కొనసాగించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరెందుకు విపల ప్రయత్నాలు చేస్తున్నారు వారిని ఎక్కడికక్కడ కట్టడి చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు వారే కల్పుకపోయే ప్రయత్నం చేస్తున్నారు.ఈ చర్య వల్ల కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల మనుగడ ప్రశ్నార్ధకంగా మారనుంది.గ్రామాలలో బిఆర్ఎస్ పాలనకు విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, అలాంటి ప్రజల మనోభావాలను దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నాయకులపై ఉంది. రానున్న ఎంపీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థలు ఎన్నికల్లోను ప్రతి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులే సర్పంచులు కావాలి, ఎంపీటీసీలు కావాలి, ఎంపీపీలు కావాలి, జెడ్పిటిసిలు అయ్యేలా, ప్రతి ఒక్కరు కృషి చేయాలి. గ్రామ గ్రామాన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆలోచించాలి నిర్ణయించారు.అనంతరం సత్యశిలా రెడ్డి మాట్లాడుతూ పట్టణాలలో కండువాలు మార్చే నాయకులు మనకు వద్దు ,కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఒంటెత్తు పోకడలను మానుకోవాలి,తిట్టిన వారిని అక్కున చేర్చుకున్నారు .ఇటువంటివి పార్టీ కి మంచిది కాదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నాయకులుగ, ప్రజాప్రతినిధులుగా కాంట్రాక్టర్లుగా ఎదగాలి తప్ప ప్రతిపక్ష పార్టీల నాయకులు కాదని, గుర్తుంచుకోవాలి ఎక్కడికక్కడ కట్టడి చేయండి.కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను పార్టీని ఆదరించిన ప్రజలను కాదని ప్రతిపక్ష పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నం చేసే నాయకులను నిలదీయండి. ఎక్కడికక్కడ ప్రశ్నించండి వారి దుశ్చర్యలను పార్టీ అధిష్టానానికి ఎప్పటికప్పుడు తెలియజేయండి.మార్పు రాకుంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలకు ప్రతి ఒక్కరికి ఫిర్యాదు చేయవలసి వస్తుంది అని అన్నారు. పార్టీలో చేరే వ్యక్తులు వారి సొంత ప్రయోజనాల కోసం వ్యాపారాల కోసం పదవుల కోసం తప్ప ప్రజల కోసం కాదని వారితో జాగ్రత్తగా ఉండాలని కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, మాజీ వైస్ ఎంపీపీ ఎక్కె వెంకటేష్ ,కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య స్వామి ,సుల్తాన్ అలీ ,మిద్దె రాములు,బంగారయ్య ,మల్లేష్ ,శేఖర్ రావు ,భాస్కర్ ,సురేష్ గౌడ్ ,పరశురాములు, ప్రశాంత్ ,శ్యాంసుందర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా పాదపూజ



**మహబూబ్నగర్ టౌన్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ఘనంగా పాదపూజ కార్యక్రమం నిర్వహించారు . స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫ్యామిలీ పేస్ట్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో తల్లిదండ్రులు ఉత్సాహం నింపారు . ఈ సందర్భంగా ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు విద్యనభ్యస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు . కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ జయరాజ్ , ఏజీఎం భాస్కర్ రెడ్డి, మహబూబ్నగర్ జోన్ కోఆర్డినేటర్ మధుసూదన్ గౌడ్, ప్రిన్సిపల్ శ్రీధర్, శ్రీకాంత్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్ డే



**పెబ్బేరు, మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో బాలబాలికలకు పండ్లు కూరగాయలు వాటిని తీసుకోవడం వలన కలిగే లాభాల గురించి వారికి బొమ్మలు గీసి బాలబాలికలకు అర్థమయ్యే విధంగా చిత్రాల ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల పండ్లు కూరగాయలకు సంబంధించిన వేషధారణలతో కన్విందు చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ బృందం కాశీ విశ్వనాథ్ రవికుమార్ పద్మ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంగళాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని అనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంఈఓగా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు, పాఠశాలను ఎంపీడీవో కోటేశ్వర్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం రవికుమార్ లు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పాల్గొన్నారు.
శనివారం కలెక్టర్ కార్యాలయంలో దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గవించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా వారి జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎ.ఓ వీరబద్రప్ప, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

- పెద్దమందడి మండలం వెల్టూరులో 1.25 ఎకరాలు కబ్జా
- శంకరసముద్రం నుంచి డెడ్ స్టోరేజీ వాడుకుంటున్న కంపెనీ
- అయిదు నెలల క్రితమే ముగిసిన నీటి తరలింపు అగ్రిమెంట్ గడువు
- భూకబ్జాలు, జలదోపిడీతో దౌర్జన్యం
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ... ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మానవ హక్కుల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ నాంపల్లి లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ... మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహ చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని, చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెల్టూర్ గ్రామస్తులు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకురావడంతో భూ ఆక్రమణలపై విచారణ చేసి నిజానిజాలు తేల్చాలని రెవెన్యూ అధికారులను ఆదేశించటంతో అధికారులు సర్వే నిర్వహించి రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని స్నేహ చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి నోటీసులు జారీ చేశారన్నారు. **– తాగునీటికి ఇబ్బందులున్నా... కంపెనీకి నీళ్ళా?** స్నేహ చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉంది. 2018 సెప్టెంబర్ 25న అయిదు సంవత్సరాల కాలపరిమితికి అనుమతి తీసుకోగా 2023 సెప్టెంబర్ 25 నాటికి ఆ అగ్రిమెంట్ గడువు కూడా పూర్తయ్యిందన్నారు. నిబంధనల ప్రకారం అగ్రిమెంట్ గడువు ముగిసిన తర్వాత తిరిగి అనుమతి పొందే వరకు నీటిని వినియోగించకూడదు. కానీ గడువు ముగిసిన తర్వాత కూడా ఇంకా స్నేహ కంపెనీ దౌర్జన్యంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. తాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు పాటించకుండా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్తున్నారని మండిపడ్డారు. **– పర్యావణానికి తూట్లు :** గత ప్రజాప్రతినిధుల అండదండలతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోయిందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళు న్నాయన్నారు. రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు.కావున ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ... ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సైన్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు ప్రసాద్ నాయుడు,రామచంద్రయ్య చారి, తెట్టేబావి ప్రసాద్, అనుదీప్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్య సాధనకు స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలి

**- జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీస్**



**గద్వాల మేజర్ న్యూస్:** విద్యార్థులు తమ లక్ష్య సాధనకు స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా ఎస్పీ రితిరాజ్, విద్యార్థులకు సూచించారు. శనివారం గద్వాల్ పట్టణ శివారు లోని వీరాపురం దగ్గర వున్న ఎస్ ఆర్ స్కూల్ యాజమాన్యం విన్నపం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం తో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను , వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృథా అవడం తో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫెలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని, విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు. మరియు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ మేడమ్ ని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ మేడమ్ విద్యార్థి దశ లో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ గద్వాల్ ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ రాములు, ప్రిన్సిపాల్ నిది చౌహాన్,పాఠశాల స్టాఫ్ మరియు 500 మంది విద్యార్థినిలు పాల్గోన్నారు.

## ప్రతి యువతి యువకులు ఎయిడ్స్, సుఖ వ్యాధులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.క్రిష్ణ**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గ్రామాలు, పట్టణాలలో నివసిస్తున్నటువంటి యువత ఎయిడ్స్,సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ అన్నారు.శనివారం ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ మహమ్మారి అనే వ్యాధి అనేక రకాలుగా రూపాంతరం చెంది ఎంతోమంది ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నది కావున దీనిపై యువతకు గ్రామాలలో నివసించేటువంటి ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎయిడ్స్ పై అవగాహన సదస్సులు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ విద్యార్థులకు ఎయిడ్స్ పై సుఖ వ్యాధులపై ఒక్కరోజు పూర్తిస్థాయి ట్రైనింగ్ నెహ్రూ యువక్ కేంద్ర సమావేశ మందిరం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఎయిడ్స్ మహమ్మారిపై సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేసి ఎయిడ్స్ మహమ్మారి బారిన పడకుండగా ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి సమాజంలో చిన్నచూపు చూడకుండగా వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ నివారణ మార్గాలని తెలియజేయడం మన బాధ్యత అని తెలిపారు. వంద మంది యువతీ యువకులకు సుఖ వ్యాధులు మరియు అనే అంశంపై ఒక రోజు ఓరియంటేషన్ మరియు ట్రైనింగ్ నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి జిల్లా డి ఎం హెచ్ ఓ జిల్లా అడిషనల్ డి ఎం హెచ్ డాక్టర్ జరీనా బేగం, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి వి కోట నాయక్ ఎయిడ్స్ కంట్రోల్ బోర్డు జిల్లా కోఆర్డినేటర్ శ్రీశైలం, సాయికుమార్ రాజేందర్ గౌడ్ అనిల్ కుమార్ గౌడ్ మరియు ఎన్ వై కే వాలంటీర్స్ పాల్గొనడం జరిగినది.

## నా విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటా - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తన విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కాలినడకన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుంటామని మొక్కుకొని మొక్కు తీర్చుకున్న వనపర్తి మండలం చీమనగుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను శనివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఫిబ్రవరి 23న చిమనగుంటపల్లి గ్రామం నుంచి 16 మంది బృందంగా ఏర్పడి పాదయాత్రగా బయలుదేరి ఫిబ్రవరి 29వ తేదీన స్వామివారి దర్శనం చేసుకుని తిరిగి వచ్చిన వారిని శనివారం ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే సన్మానించిన వారిలో గ్రామ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,బుచ్చారెడ్డి, భాస్కరరావు, బాబురావు, సోమ్లా నాయక్, దూదేష్ నాయక్, అబ్రహం, భాను ప్రకాశ్ రెడ్డి, బాబ్జి రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాలస్వామి సుఖేందర్ రెడ్డిలు ఉన్నారు.

## గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శనివారము ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది.విద్యార్థులూ హెడ్మాస్టర్గా చరణ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా శివ, విష్ణు, దివ్య, అనూష, మధురిమ, నందిని వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమంలో తమ విధిని చాలా మంచిగా నిర్వహించారు,తమ లోని చదువు యొక్క ప్రతిభ పటావం గురించి తమను తాము నిరూపించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినిచ్చే విధంగా ఉండాలి అని చెప్పారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, వెంకటమ్మ ,శేఖర్రావు, పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమాలపై అవగాహన సదస్సు




**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో శనివారము రోజు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం హైదరాబాద్ కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు జాతీయ సేవా పథకం యొక్క ప్రత్యేక సేవ శిబిరంలో భాగంగా సామాజిక సమస్యలు మరియు స్థానిక సమస్యలు,బాల్య వివాహం మరియు దాని ప్రభావం, బాలికా విద్య, బాల కార్మికులు ,మద్యపానం,రక్తహీనత గురించి గ్రామస్థులకు అవగాహన కలగచేయటానికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పీ ఒ 'రాధిక ధాములూరి, సుప్తా సర్కార్ మరియు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ తో ఆగిన గృహ జ్యోతి
## మండల విద్యుత్ అధికారి అమర్ సింగ్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ప్రభుత్వం 200 యూనిట్లలోపు ఉచితంగా అందిస్తున్న గృహజ్యోతి పథకం ఎన్నికల కోడ్ తో ఆపడం జరిగిందని మండల విద్యుత్తు అధికారి అమర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎండి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు గృహ జ్యోతి జీరో బిల్లులను ఆపడం జరిగిందని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గృహజ్యోతి ప్రక్రియ నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఎస్సీ వెంకట్ రమేష్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈనెల 28 వరకు నిలిపివేస్తున్నట్టు వారు తెలిపారు అనంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వనపర్తి జిల్లా వాసి





వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన సింగారపు వినోద ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి, కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా వస్తుందని నిరూపించారు. నాగవరం గురుకుల పాఠశాలలో పి జి టి మ్యాథమెటిక్స్ అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సింగారపు వినోద ఫిబ్రవరిలో పీజీటీ మ్యాథమెటిక్స్ గురుకుల టీచరుగా ఉద్యోగం సాధించి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. గురువారం విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో జూనియర్ లెక్చరర్ మ్యాథమెటిక్స్ కు ఎంపికయ్యారని, శుక్రవారం విడుదల చేసిన టీజీటీ మ్యాథమెటిక్స్ ఉద్యోగానికి కూడా ఎంపికై ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించిన మహిళగా ఆమె నిలిచారని, మూడు ప్రభుత్వ ఉద్యోగాలలో తనకిష్టమైన జూనియర్ లెక్చరర్ మ్యాథమెటిక్స్ ఉద్యోగంలో చేరబోతున్నానని ఆమె తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి వివాహమై ఇద్దరు పిల్లల సంతానం కలిగినప్పటికీ వంటింటికి పరిమితం కాకుండా అలుపెరుగని కృషితో పట్టుదలగా చదివి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి మహిళలకు ఆదర్శంగా నిలిచిన సింగారపు వినోదను చదువుకునేలా ప్రోత్సహించిన చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న భర్త సింగారపు సతీష్ను చిట్యాల గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు అభినందించారు.

## మతసామరాస్యాపన్ని కాపాడేందు కృషి చేయడం అభినందనీయం: డిఐఓ డాక్టర్? రవి కుమార్? నాయక్?





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్? కర్నూల్? జిల్లా, పట్టణ కేంద్రంలోని టీఎన్?జివో భవన్? వద్ద సవేరా మైనారిటి వెల్ఫేర్? అసోసియేషన్? ఆధ్వర్యంలో శనివారం శ్రీశైలం కాలినడకన వెళుతున్న శివ స్వాముల కోసం మెడికల్? క్యాంప్?, పండ్లు, చల్లని పానీయాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాగర్?కర్నూల్? జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిఐఓ (డిస్ట్రిక్ట్? ఇమ్యునైజేషన్? ఆఫీసర్?) డాక్టర్? రవి కుమార్? నాయక్? ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గౌరవ అతిథులుగా జిల్లా అదనపు వైద్య శాఖ డిప్యుటి డిఎంహెచ్?ఓ డాక్టర్? వెంకట్? దాస్?, జిల్లా ఆసుపత్రి ఆర్?ఎంఓ డాక్టర్? దశరథ్?, టిఎన్?జీవోస్? సంఘం జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్?, కార్యదర్శి, సవేరా మైనారిటి వెల్ఫేర్? అసోసియేష్న్? ముఖ్య సలహాదారుడు ఎండి. షర్ఫుద్దిన్?, తాలుక కార్యదర్శి ఎం. సురేష్? కుమార్?, రెడ్? క్రాస్? సొసైటి జిల్లా కార్యదర్శి రమేష్? రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఐఓ డాక్టర్? రవి కుమార్? నాయక్? మాట్లాడుతూ దశాబ్ద కాలంగా నాగర్?కర్నూల్? జిల్లా కేంద్రంలో సవేరా మైనారిటి వెల్ఫేర్? అసోసియేషన్? ఆధ్వర్యంలో మత సామరస్యాన్ని పెంపొందించే విధంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు అందరి ఆదరణ చూరగొనడం అభినందనీయమని అన్నార. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సుధీర్ఘ దూర ప్రాంతాల నుంచి నాగర్?కర్నూల్? పట్టణం మీదుగా శ్రీశైలం వెళుతున్న శివ స్వాముల కోసం మెడికల్? క్యాంప్?, పండ్లు, చల్లని పానియాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎంతో కఠోర దీక్షను బూని శివ స్వాములు కాలి నడకన వెళ్లే క్రమంలో వారి కాళ్లకు అయ్యే గాయాలకు ప్రథమ చికిత్స, మసాజర్లతో ఉపశమనం కల్పించి వారి ప్రయాణానికి మరింత తోడ్పాటు అందించేందుకు సవేరా మైనారిటి వెల్ఫేర్? అసోసియేషన్? సభ్యులు చేస్తున్న కషి అభినందనీయమని అన్నారు. అనంతరం డిప్యుటి డిఎంహెచ్?ఓ వెంకట్? దాస్?, ఆర్?ఎంఓ దశరథ్?లు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను చేపడుతూ మత సామరస్యాన్ని పెంపొందిస్తున్న సవేరా మైనారిటి వెల్ఫేర్? అసోసియేషన్? సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం టిఎన్?జీవోస్? జిల్లా అధ్యక్షుడు వెంకటేష్? మాట్లాడుతూ సవేరా మైనారిటీ వెల్ఫేర్ అసోసియేసన్ సబ్యులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను గత నాలుగు సంవత్సరాలుగా తాను సైతం భాగస్వామ్యం అవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సవేరా మైనారిటి వెల్?ఫేర్? అసోసియేషన్ సబ్యులు ఎండి. అష్రఫ్?, ఎంఏ. కరీమ్?, ఆసీఫ్?, గులాం అహ్మద్?, ఫయాజ్? ఖాన్?, మహమూద్? అలీ, ఎంఏ. రహీమ్?, సయ్యద్? మాజీద్?, సయ్యద్? షకీల్? తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం
## ఈ నెల 5న అచ్చంపేటలో జిల్లా స్థాయి ఎంపికలు

**లింగాల, మేజర్ న్యూస్ :** గిరిజన సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పీఎంఆర్సి, అకాడమిక్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ తిరుపతయ్య తెలిపారు.శనివారం లింగాల గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యములో ప్రతిష్టాత్మకంగా 2024-25 విద్యా సంవత్సరానికి సికింద్రాబాద్ బోయినపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని వాటర్ స్పోర్ట్స్ అకాడమీ యందు కయాకింగ్, కనోయింగ్, సెయిలింగ్, పెన్సింగ్ క్రీడాంశాల్లో బాలకలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్పోర్ట్స్ అకాడమి యందు 5వ తరగతి ప్రవేశానికి గాను విద్యార్థినీ, విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో,30 మీటర్ ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 6 ఐ 10 కెటిల్ రన్ మరియు 800 మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తారని తెలిపారు. ప్రతిభ ఆధారముగా 5వ తరగతిలో ప్రవేశానికై జిల్లా నుండి 10 మంది బాలురు,10 మంది బాలికలను ఎంపిక చెయడం జరుగుతుం దన్నారు.ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి 9 నుండి 11 సంవత్సరాల వయస్సు వుండి ప్రస్తుతము 4వ తరగతి చదువుచున్న జిల్లాలోని బాల బాలికలు అర్హులన్నారు. జిల్లా స్థాయి ఎంపికలను ఈ నెల 5 న అచ్చంపేట లోని ట్రైబల్ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. తుది ఎంపిక పోటీలు ఈ నెల 21న హైదరాబాదులోని హకీంపేట క్రీడా పాఠశాలలో నందు నిర్వహిస్తారని అన్నారు. ఆసక్తి కలిగిన గిరిజన బాలబాలికలు రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు, ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి బోనఫైడ్, అధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ఈ నెల 5 న ఎంపిక జరిగే అచ్చంపేట లోని ఎన్టీఆర్ మినీ స్టేడియం యందు హాజరు కావలని సూచించారు. ఇతర వివరములకు అచ్చంపేట లోని సహయ గిరిజన అభివృద్ధి కార్యలయంలో గాని అకాడమీ సెల్ స్పోర్ట్స్ ఆఫీసర్, బి.భీమ్లు నాయక్ సెల్ నెంబరు 9010615106, అకాడమీ సెల్ పియంఆర్సి, ఎసియంఓ డి.తిరుపతయ్య సెల్ ఫోన్ నెంబర్ 7981525389 కు సంప్రదించాలని కోరారు.

# పోలియో కార్యక్రమం విజయవంతానికై అవగాహన ర్యాలీ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ మైదానంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీనీ ఇమ్మునైజెషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలోవైద్యులు వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు, పాటశాల విద్యార్థులు నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు ఈ పల్స్ పాలియో అవగాహన ర్యాలీ నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సున్న నుండి ఐదు సంవత్సరాల లోపు గల 89,439 మంది చిన్నారులను గుర్తించామని, వీరందరికీ పోలియో చుక్కలు వేయడానికి 613 పోలియో బూత్ లలో 2620 మంది వ్యాక్సినేటర్లను అందుబాటులో ఉంచామని, హై రిస్క్ ఎరియలు అయినటువంటి ఇటుక బట్టిలు, కన్స్ట్రక్షన్ ఏరియాలు, సంచార జాతులు నివసించే ప్రదేశాల్లో పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసామని, పోలియో ఆదివారం రోజునే వంద శాతం లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు రూపొందించి అమలు పరుస్తున్నమని తెలిపారు. పోలియో ఆదివారము రోజు ఎక్కడైనా చిన్నారులు మిగిలిపోతే సోమ మరియు మంగళ వారం రోజున వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. స్వచంద సంస్థలు, ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించి పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. కృష్ణ మోహన్, వైద్య అధికారి డా నారాయణ స్వామి, డా. నీరజ్, మస్ మీడియా అధికారి నర్సింహ, రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, వి.సి.సి.ఎమ్. అన్వర్ పర్యవేక్షణా అధికారి కేశవులు, మల్లమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**మాగనూరు మేజర్ న్యూస్:** మండలంలోని నేరడగం సిద్ధలింగేశ్వర విద్యాలయం ఇ/మీ నందు శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి ప్రతి తరగతి గదిలో ఉపాధ్యాయులను విద్యార్థులు పాఠాలను చక్కగా బోధించారు. కలెక్టర్ గా అవసలి మమత, డిఈఓగా శ్రీనాథ్, ఎంఈఓగా ఎస్.పవన్, ప్రధానోపా ధ్యాయులుగా ఊట్కూర్ సింధుజ, మనేజ్మెంట్ గా, ఎస్ శివ శంకర్ ఉన్నారు. అదనంగా 25 మంది ఉపాధ్యాయులుగా వారి పాత్ర పోషిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సిద్ధలింగా స్వాముల వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు చాలా చక్కగా నిర్వర్తించారని అలాగే క్రమశిక్షణతో పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు చిన్నప్పటినుండే ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉత్తమ పదవులు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శ్రీ పంచమ సిద్ధలింగా మహా స్వాములు ప్రధానఉపాధ్యాయులు కె. స్వాతి, మనేజ్మెంట్ గంగాధర్,పరుశురాం, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ నందు

### స్వపరి పాలన దినోత్సవ వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర నందు విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు సందర్భంగా ఇందులో 18 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు .అందులో హెడ్మాస్టర్ గా సాయి వరుణ్ కలెక్టర్ గా జస్వంత్. డిఇఓ గా జునేద్ రేహాన్ తహసిల్దార్ గా సాయి చరణ్ ఎంఈఓ పి శివ పిఈటిలుగా అనిల్ కుమార్. రాకేష్ కర్మచారిగా (అటెండర్ గా) శ్రీహరి పాల్గొని విద్యార్థులు వారి బోధన పటిమను చూపించారు.

## రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల కొత్వాలకు ఘన సన్మానం - కాంగ్రెస్ యువ నాయకులు మోహమ్మద్ ఇమ్రాన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించబడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, డీసీసీ మాజీ అధ్యక్షులు ఉబెదుల్లా కొత్వాల్ ను యువజన కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ ఇమ్రన్ ఆధ్వర్యంలో శనివారం ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీకి 40 ఏళ్ల నుండి విశేష సేవలందిస్తున్న కొత్వాల్ కు సముచిత స్థానం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇద్రిస్, నవీద్, రయీజ్, అతహర్, అసరా, ఫెరోజ్, మోయిజ్, అజీమ్, జమీర్, అహ్మద్, హసన్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



**లింగాల ,మేజర్ న్యూస్:** సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, గిరిజ అన్నారు. జిల్లా మహిళా సాధికారిత కేంద్రం, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శనివారం లింగాలలో మహిళా దినోత్సవ ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలో అక్షరాస్యతను పెంపొందించినప్పుడే మహిళా సాధికారికత సాధ్యమన్నారు. మహిళలు చదువుకోకపోవడంతో మూఢ నమ్మకాల బారిన పడుతున్నారని నేటికీ బాల్యవివాహాలు, వరకట్న వేధింపు జరుగుతుండడం దారుణమని వాపోయారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబ తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందని సూచించారు. మహిళలను చైతన్యపరిచివారి వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని వాటి సేవలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యమ్మ ,హబ్ జెండర్ స్పెషలిస్ట్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- పోలియో వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**
**- ఉప జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్**



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** జిల్లావైద్య ఆరోగ్యశాఖ ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాలో ఈనెల3న ఆదివారం నాడు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పోలియో కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకొని, విజయవంతం చేయాలని ఉపజిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏం.వెంకట్ దాస్ అన్నారు.శనివారంనాడు బిజినేపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి,బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్వయంగా పోలియో ఏర్పాట్లను పరిశీలించారు.పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరంల వరకు గల పిల్లలందరికీ తప్పనిసరిగా రెండుచుక్కల పోలియో మందును ఈ విడుతలో వేయించాలని ఆయన సూచించారు.ఇటీవల గతంలోపోలిచుక్కలు వేసుకున్నప్పటికీ,తిరిగి ఈ విడుతలో తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియోచుక్కల కేంద్రాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని,ప్రయాణంలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు బస్టాండ్లలో వేయించాలని సూచించారు.పోలియోచుక్కలు వేయుటలో,వ్యాక్సిన్ నాణ్యత ప్రమాణాలు పాటించడంలో,వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. సోమవారం నాడు, మంగళవారం నాడు నియమిత సిబ్బంది ఇంటింటా పోలియో చుక్కలు వేశారా,లేదా పరిశీలించి,వేయని వారికి ఇంటి వద్దనే అర్హులైన పిల్లలకు చుక్కలు వేయాలని సూచించారు. ఇటుక బట్టీల తయారీ, కోళ్ల ఫామ్స్,గ్రామానికి ఆవాస దూరంలో ఉన్న కుతుంబలలో చిన్నారులను గుర్తించి మొబైల్ యూనిట్ల ద్వారా ప్రత్యేకంగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు.అన్ని రూట్లల్లో పోలియో పర్యవేక్షకులు విధిగా పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఏం.శివకుమార్,డాక్టర్ మేఘన,అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాస్,హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీ యూ లో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు





**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ 285 వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్ హాజరై మాట్లాడుతూ,సంత్ సేవాలాల్ యుగ పురుషుడని, సమాజం లో ఎన్నో రుగ్మతలను రూపు మాపడని, లంబాడిలకే కాదు యావత్తు హిందూ సమాజానికే ఆరాధ్య దైవం అని, బ్రిటిష్, ముస్లిం ల పరిపాలన లో అస్తవ్యస్తమైన బంజారా లను ఏకతాటి పై నిలిపారని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విశ్వ వ్యాప్తం చేశారని, అహింస ధర్మాన్ని ఆచరించి, యువత కు ఆయన బోధనలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. ప్రధాన వక్త ఆచార్య గోనా నాయక్, సెంట్రల్ యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ ,సేవాలాల్ గారు గొప్ప సంఘసంస్కర్త అని, ఆయన చరిత్ర ను భవిష్యత్తు తరాలకు అందించడానికి చాలా మంది కృషి చేశారని, ఆయన స్వస్థలం అనంతపురం జిల్లా, గుత్తి మండలం, నల్ల బండ ప్రాంతం అని, ఒక పాట ద్వారా ఆయన చరిత్రను కనుగొన్నారని,1989 లో మొదలైన పరిశోదన 1994 లో పూర్తి స్థాయి చరిత్ర ఆధారాలతో సహా ధ్రువీకరించబడిందని,2002 నుంచి గుత్తి ప్రాంతం లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని పెద్ద జాతర జరుగుతుందని అన్నారు.సభాధ్యక్షులు డా నాగం కుమారస్వామి మాట్లాడుతూ మన చరిత్ర మనమే రాసుకోవాలని, మహానుభావుల జీవిత చరిత్ర ను తెలుసుకొని జీవితం లో ఎదగాలని అన్నారు. అనంతరం వ్యాసరచన, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వచ్చిన అతిధులచే బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు బంజారా నృత్యం చేసి, అలరించారు.కార్యక్రమం లో ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోజ్ మహారాజ్, ఈసీ మెంబెర్ నూర్ జహాన్, పరీక్ష ల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్,ప్రిన్సిపాల్స్ డా చంద్రకిరణ్, డా బషీర్ అహ్మద్, అధ్యాపకులు డా అర్జున్ కుమార్, డా రవి కుమార్, డా శ్రీధర్ రెడ్డి, డా ప్రభాకర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, గాలేన్న, ఈశ్వర్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్,డా పర్వతాలు, డా చంద్రశేఖర్, సురేష్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవీందర్, రామ్మోహన్, సత్యం, కిరణ్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని ? ఎవరైనా గైర్హాజరు అయ్యారా అని కళాశాల ప్రిన్సిపల్ ను ఆయన అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్ర%శీ% ప్రాంగణంలోకి బయటి వాళ్ళు ఎవ్వరూ రారాదని, అలాగే కేంద్రంలో ఉన్న సిబ్బంది నీళ్ళు, టీ తీసుకు వస్తామని బయటికి వెళ్ళరాదని కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కళాశాలలో ఉన్న తరగతి గదులను పరిశీలించారు. మొదటి అంతస్తులో ఉన్న గదులను దేనికోసం వినియోగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మక్తల్ తహాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నమూనా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని చూశారు. అక్కడే ఉన్న ఎన్నికల విభాగం గదిని పరిశీలించి, అక్కడి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఆ తర్వాత మక్తల్ పట్టణంలోని చెరువు (మినీ టాంక్ బండ్) కు ఇటు వైపున గల 400 సర్వే నంబర్ లోని 4 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఆ భూమిలో కొంత భాగం స్మశాన వాటిక ఉందని, మిగతా భూమి ఖాళీగానే ఉందని సర్వేయర్ కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తహాసిల్దార్ సువర్ణ రాజు, గిర్ధావర్ విజయ్ కుమార్, సర్వేయర్ బాలరాజు ఉన్నారు.

## పోలియో మహమ్మారిని తరిమి కొడదాం ఎంపీపీ ప్రహ్లాద రెడ్డి



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా అయిజ పట్టణ పరిధిలో పోలియో చుక్కలు వేస్తున్న సందర్భంగా అయిజ మండల ఎంపీపీ ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ పోలియో ను ఈ భూమిపైనుండే తరిమి కొడదాం అని అన్నారు. ఈ ఆదివారం నుండి ప్రారంభమయ్యే కార్యక్రమంలో పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలని అని అన్నారు.భవిష్యత్తు లో ఎవరు కూడా పోలియో బారిన పడరాదన్నారు. 3,4 వ తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటిటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారన్నారు.మండల పరిధిలోని ఆ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.

## జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

### వర్గీకరణ సాధనే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళి.



**గద్వాల మేజర్ న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించి మాదిగ అమరులకు నిజమైన నివాళులు అర్పిస్తామని ముఖ్య అతిథిగా రామేశ్వరి కురుమన్న మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం మాదిగ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ “ జాతి అస్థిత్వం కోసం,ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా తప్ప మాదిగలకు సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదు కనుక రాజీలేకుండ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. ఎం ఎస్ పి .జిల్లా ముఖ్య నాయకులు సంధ్య అశోక్ మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల మోషే మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా నాయకులు కన్న మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు తిమ్మాన్న మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మాజీ మండలఅధ్యక్షులు దినేష్ మాదిగ, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రంజిత్ మాదిగ, ఉప సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బుడుకల ప్రకాష్ మాదిగ, అంబెడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు గంజిపేట కురుమన్న మాదిగ, ఎం ఆర్ పి ఎస్ నాయకులు, డాక్టర్ సుధాకర్ మాదిగ,అడ్వకేట్ నాగరాజు మాదిగ

సూర్య
www.suryaa.com
ఆదివారం
3 మార్చి 2024

## యువత ఆధ్వర్యంలో శివ స్వాములకు పండ్లు అల్పాహారం పంపిణీ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** బిజినపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని కాలినడకన,వాహనాలలో వెళ్తున్న శివస్వాములకు, శివ భక్తులకు,మండల యువత సభ్యులచే ఏర్పాటుచేసిన శిబిరంలో స్వాములకు పండ్లు, అల్పాహారం అందిస్తూ పంపిణీ కార్యక్రమాన్ని పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత శివస్వాములకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. భక్తి మార్గంలో నడవాలని, యువత సేవా తత్పరత కలిగి ఉండడం,సామాజిక సేవలో యువత ఉండడం, కాలినడకన వెళ్లే భక్తులకు సేవ చేయడం పుణ్యఫలితం దక్కుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో యువత హితోధికంగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి,నరేందర్ రెడ్డి యుగేందర్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,శ్రీశైలం,నరేష్,ఉపేందర్ రెడ్డి యువత సభ్యులు పాల్గొన్నారు.

## గద్వాల్ ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి




**గద్వాల మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రితిరాజ్ (ఐపీఎస్), ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో కార్యాలయ ఏ.ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్ మాజీ స్పీకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా వారి జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్సై లు శ్రీకాంత్, విక్రమ్, రజిత, డీ సిఆర్బి, ఎస్బి, ఐటీ సెల్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల కొండకు శివ స్వాములు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని పైపాడు లో శనివారం శివ వీరాంజనేయ స్వామి ఆలయాలలో శివ స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్చి 8న శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సందర్భంగా మండల అర్థం మండల పావు మండలం దీక్ష స్వీకరించి శివ స్వాములు ఈ దీక్ష విరమణ సమయంలో జ్యోతిర్ముడిని శ్రీశైలంలో సమర్పిస్తారు. శనివారం తెల్లవారుజామున శివుడికి అభిషేకాలు నిర్వహించి అనంతరం జ్యోతి ఇరుముడి కట్టుకొని మాలాధారణ విడిచేందుకు శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా భజన వైద్యాల మధ్య ఊరేగింపుగా ఊరి పొలిమేర వరకు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు క్షేమంగా వెళ్లి రావాలని శివ స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే పిఆర్టియు తెలంగాణ ధ్యేయం పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారమే ధ్యేయం అని పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్ అన్నారు.జీవో 317 అమలుతో వేల కుటుంబాలు కన్నీటి పర్యంతమయ్యాయి.అప్పటి ప్రభుత్వం ఆదరా, బాదరా, అనాలోచిత, అశాస్త్రీయమైన విధానంతో, తనకున్న విచక్షణాధికారాన్ని వినియోగించి ఉద్యోగ, ఉపాధ్యాయులను బలవంతంగా సుదూర ప్రాంతాలకు పంపించడంతో వేల కుటుంబాలు అంధకారంలోకి నెట్టి వేయబడినవి. ఏ ఒక్క ఉపాధ్యాయ సంఘం కూడ ప్రశ్నించకపోగా, ఆ జీవోను అభినందించారు. సుదీర్ఘకాలంగా స్థిర నివాసం ఏర్పరచుకొన్నవారు తమ స్థానికతను కోల్పోయి గత మూడు సంవత్సరాలుగా అధికారులకు విన్నపాలు చేస్తున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం కలగలేదు.ఇట్టి సమస్యను పరిష్కరించడానికి కేవలం పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పలుమార్లు ధర్నాలు చేసి అరెస్టయిన సందర్భాలు చాలా ఉన్నాయి. అప్పటి ప్రభుత్వం ఉపాధ్యాయుల విన్నపాలను, ఆవేదనను పట్టించుకోకపోవడం ఉపాధ్యాయ సంఘాలు కూడా తమకేమీ పట్టనట్టు ఉదాసీనతను పాటించడం, ఉపాధ్యాయులను నిరాశ నిస్పృహల్లోకి నెట్టివేసినాయి. కేవలం పిఆర్ టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయుల పక్షాన పోరాటం చేస్తూ సమస్య యొక్క తీవ్రతను ఇటు మంత్రులకు అటు పై అధికారులకు చేరవేస్తూ తగిన సలహాలు సూచనలు ఇస్తూ ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పడడం గౌరవ ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి మొగ్గుచూపడం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పరచి సమస్యల పరిష్కారానికి మార్గం వేయడం తో ఉద్యోగ,ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోమని,తిరిగి సొంతగూటికి వెళ్ళవచ్చని భావిస్తున్నారు. 317జీవోలో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేసిన తర్వాత నే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని కోరనైనది అని తెలిపారు.ఈ ప్రయత్నంలో హర్షవర్ధన్ రెడ్డి వెలకట్టలేని సహాయమన్నారు.దామోదర మంత్రి రాజనర్సింహ అధ్యక్షతన ఏర్పడిన మంత్రివర్గ ఉప సంఘం తమకు పూర్తి న్యాయం చేస్తుందని, అందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తున్న హర్షవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలుపుతూ వీలైనంత త్వరగా వారి వారి కుటుంబ సభ్యుల మధ్యకు చేరే విధంగా సహకరించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి.నశీర్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన రామచంద్రారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజున ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ను ప్రారంభించారు జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ను ప్రారంభించాను. ముందుగా ఈ అవకాశం ఇచ్చిన దేవస్థానం కమిటీ వారికి కృతజ్ఞతలు అంటూ ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని దాచివేసి టోర్నమెంట్ మొదలుపెట్టారు. క్రీడలను మనకు సమయం దొరికినప్పుడల్లా ఉత్సాహంగా ఉల్లాసంగా ఆడేందుకు యువకులను ప్రోత్సహించాలని ఇలా పండగలు జాతరలు సంబరాలలో క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రత్యేకంగా టోర్నమెంట్లను పెట్టుకోవడం అనేది నేటి యువత ఆరోగ్యానికి ప్రత్యేకంగా మనం అవకాశం కల్పించిన వారమవుతామని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు అనంతరం వీరేశ్వర స్వామిని దర్శించుకుని వచ్చిన భక్తులందరూ దేవస్థానం కమిటీ వారికి సహకరించి భక్తిశ్రద్ధలతో జాతరను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, దేవస్థానం కమిటీ వారు, ప్రజలు , బిజెపి కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

## విప్లవ పార్టీల మహాసభలను విజయవంతం చేయండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** దేశంలో ఉన్న మూడు కమ్యూనిస్టు పార్టీలు విలీనం అవుతున్న సందర్భంగా మార్చి 3,4,5 న ఖమ్మంలో జరిగే మహాసభల గోడ పత్రికలు శనివారం శాంతినగర్ లో అంబేద్కర్ చౌక్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూఈ సమాజ మార్పు కోసం ఎంతోమంది కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారన్నారు. ఈ దేశంలో కమ్యూనిష్టు పార్టీలు చీలికలతో వీడిపోతే, దాన్ని అలుసగా చేసుకొని ఈ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను పాల్పడుతూ,ఒక మతోన్మాద ఫాసిస్టు విధానాలను కొనసాగిస్తున్నారనీ అన్నారు.ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజలపై నియంత నియంతృత్వ పాలనను సాగిస్తూ, కార్పొరేట్ శక్తులకుఈ దేశాన్ని అమ్మేస్తున్నారని అన్నారు. ఈ తరుణంలో ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం అందరూ ఒక్కటిగా పోరాడాలని మొట్టమొదటిసారిగా మూడు కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంథా , పిసిసి(ఎం.ఎల్), సీపీఐ(ఎం.ఎల్) రెవల్యూషనరీ ఇనిషియేటివ్ పార్టీలు ఐక్యం అయ్యి సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీగా ఏర్పడుతుంది అని అన్నారు. ఈ విలీన మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో మార్చి 3,4,5 తేదీలలో జరుగుతాన్నాయని తెలిపారు. మార్చి మూడవ తేదీన ఖమ్మంలో వేలాదిమంది ప్రజలతో ర్యాలీ,భారీ బహిరంగ సభ ఉంటుందని వారు తెలియజేసారు. ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, మేధావులు పాల్గొని ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని,వారి విధానాలను ప్రశ్నిస్తూ,ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై, పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జులకల్ మధు పి డి ఎస్య యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కనగల ప్రేమ రాజు సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం మరియు ఎర్రవల్లి మండలంవిస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డా సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందరికీ సమాన న్యాయం జరుగుతుంది బీదల పార్టీ బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతాయి కష్టపడిన కార్యకర్తలు మరియు వెంట నడిచిన కార్యకర్తలను మర్చిపోను అందరిని నా మనసులో ఉంచుకుంటాను. వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో మరి ఎక్కువగా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానందరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవలి రవి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి వేముల శ్యామ్ ఎరవల్లి నీలి శీను మహిళా నాయకురాలు రాధా బజారి తోపాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొనరు.

## చిరస్మరణీయులు దుద్దిల్ల శ్రీపాదరావు - కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్



**రాజాపూర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిరస్మరణీయులు అని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ పేర్కొన్నారు. శనివారం రాజాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ మాట్లాడుతూ మార్చి 2వ తేదీన ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎన్ఎంబీ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారని ఆయన గుర్తు చేశారు. 1983 నుంచి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారని. అసెంబ్లీ స్పీకర్ గా పని చేశారన్నారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేసినట్లు పేర్కొన్నారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని ఈ సందర్భంగా గోనెల రమేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, నసీర్ బేగ్, వనపర్తి రమణ, విక్రమ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, జాకీర్, వెంకటయ్యా, రమేష్ ఆర్మీ, వినోద్, తరుణ్, శేఖర్, శ్రీశైలం, గ్రామపంచాయతీ కార్యదర్శి గోపాల్, కారోబార్ రాము తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు డిమాండ్ చేశారు. శనివారం వరి ధాన్యం అక్రమాలపై జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ సంచి త్ గంగ్వార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి, నేతలు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరించి, బియ్యం తయారుచేసి ఇవ్వాలని మిల్లులకు సివిల్ సప్లయ్ శాఖ ధాన్యం అప్పగించిందని, బియ్యం పెట్టాల్సిన గడువు ఎప్పుడో ముగిసిన ఇప్పటికీ పెట్టలేదన్నారు. జనవరి 31వ తేదీ వరకు బియ్యం పెట్టాలని రైస్ మిల్లర్లను ఆదేశించినా బే ఖాతారు చేశారన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ మళ్లీ ఫిబ్రవరి 20వ తేదీకి గడువు పొడిగించారని, అయినా పూర్తిస్థాయిలో బియ్యం పెట్టలేదన్నారు. కొందరు మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం బియ్యం చేసి వ్యాపారం చేయటమే కారణమని ఆరోపించారు. ఇటీవల చిన్నంబాయి మండలం పెద్ద దగడ లో వనపర్తి మండలం నాచపల్లికి చెందిన ఒక మిల్లర్ లక్ష 15 వేల బస్తాలు నిలువ చేశారన్నారు. పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన హమాలీల ద్వారా రాత్రిపూట పెద్ద దగడలోని గోదాం నుంచి ధాన్యం తీసుకు వెళుతుండగా పట్టుకున్నారన్నారు. ఇందులో 13 మందిపై కేసులు పెట్టి కొందరిని అరెస్టు చేశారని, అక్రమాలకు ఇదొక ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రభుత్వం మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు వారు పెట్టిన బియ్యం, మిల్లులో ఉన్న ధాన్యం స్టాక్ లెక్కలను పరిశీలించి, మిల్లర్లను వారికి అండగా నిలుస్తున్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి. కళావతమ్మ, శ్రీహరి, గోపాలకృష్ణ, రాబర్ట్, రమేష్, రాజనగరం కృష్ణయ్య, నరేష్, కుతుబ్, చంద్రశేఖర్, మహేష్, బాలకృష్ణ, కురువ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి పూజ శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో శనివారం శివాలయం లో గ్రామానికి చెందిన శివ మల దీక్ష చేస్తున్న స్వాముల ఇరుముడి కార్యక్రమం జరిగింది,గత మండల రోజులుగా ఎంతో నిష్టతో పూజ కార్యక్రమలు చేసిన స్వాములు నేటి నుంచి కలినడకతో శ్రీశైలం బయలు దేరి వెళ్ళారు,ఈ ఇరుముడి పూజ కార్యక్రమానికి వచ్చిన స్వాములు,వారి బంధువులు,భక్తులకు అందరికీ నాగం రామకృష్ణ రెడ్డి ట్రస్టు తరపున ,గ్రామ మాజీ ఎంపీటీసీ నాగం కర్ణకార్ రెడ్డి అన్నదాన కార్యక్రమం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ట్రస్టు తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,అలాగే ట్రస్ట్ తరపున గ్రామంలో వివిధ కార్యక్రమాలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది ,అవసరం ఉన్న వారు ఎప్పుడైనా తనను కలవ వచ్చు అని వారికి తగు సహాయం అందిస్తామని తెలిపారు.

## మూర్చపోయి పొలం పనికి వెళ్లినా రైతు మృతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని తలుపునూరు గ్రామానికి చెందిన కావలి సింగోటి మన్నెమ్మ దంపతుల కుమారుడు కావలి కృష్ణయ్య(40) శనివారం తెల్లవారుజామున తను కౌలుకు చేస్తున్న వరి చేనుకు నీళ్లు పెట్టడానికి వెళ్లి అదే సమయంలో మూర్చపోయి అదే వరిమడిలో పడ్డాడు తల బురద లో మునగడంతో కృష్ణయ్య అక్కడికక్కడే మరణించాడు చుట్టుపక్కల గల రైతులు చూసి వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు కృష్ణయ్యకు భార్య కాశమ్మతోపాటు ఒక కుమారుడు ఐదు నెలల పాప ఉన్నారు ఉన్న ఒక్క కొడుకు మరణించడంతో కృష్ణయ్య తల్లిదండ్రులు భార్యాపిల్లల రోదనలు చూసి గ్రామస్తులు ఎంతో బాధ పడ్డారు.ప్రభుత్వం తరపున తగిన సహాయం అందజేయాలని కోరారు.

## శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం
## 6 వార్డు కౌన్సిలర్ కంచరవి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** శివమాల ధరించిన స్వాములకు ఆరో వార్డు కౌన్సిలర్ కంచరవి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం తిరుమల కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఇరుముడి, శివస్వాముల పాదయాత్ర కార్యక్రమం ఉండడంతో, శివ స్వాములకు, అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని కంచె రవి అన్నారు. ఆ పరమశివుని మాలాధారణ చేసిన స్వాములకు సేవ చేయడం మంచి అనుభూతిని కలిగించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి పరమేశ్వర శ్రీను, గోకం బాలరాజు, బోలమోని రమేష్, బోలమోని అంజి, గోకం మదు, రమేష్, ఏర్పుల మహేష్, ఆంజనేయులు, రాఘవేంద్ర, చిన్న రాయుడు, కంచ శ్రీకాంత్, మనీ ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గన్నారు.

## ఘనంగా ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా మజ్లీస్ ఎత్తేహాదుల్ ముస్లిమీన్ 66వ ఆవిర్బా దినోత్సవం జిల్లా కేంద్రంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మున్నా బాయ్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ జిల్లా సెక్రటరి ఎండీ ఇమాముద్దీన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ మైనారిటీ లకే కాకుండా బీసీ ఎస్సి ఎస్టీల మైనారిటీ సమస్యలకై పోరాడుతుందన్నారు. ఎంపి అసదుద్దీన్ ఓవైసీ నిరంతరం సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లీస్ పార్టీ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ రఫీ, ఎండీ సర్ఫుద్దీన్, గౌండన్ షఫీ, సయ్యద్ ఫరూక్ పాషా, అస్లాం, అంజాద్, నదిమ్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు బంగారం వితరణ చేసిన డి.ఆర్.శ్రీధర్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన డి.ఆర్.శ్రీదర్ అర తోలం బంగారం దెవాలయ పెద్దలకు అందజేయడం జరుగుతుంది వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు వారికి ఎల్లప్పుడూ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నాం.

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి వరించిన ఉద్యోగాలు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని దోరేపల్లి గ్రామపంచాయతీకి అనుబంధ తండా అయిన పొర్లకుంట తండా గ్రామానికి చెందిన ఒకే కుటుంబా నికి చెందిన ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు వరించాయి. ప్రియాంక తెలంగాణ గురుకుల గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం, రెండు ఉద్యోగాలు, అరుణ తెలంగాణ గురుకుల జూనియర్ లెక్చరర్, దివ్య బిఏఎంఎస్ ఉద్యోగాలు సాధించా రు. ఉద్యో గాలు రావడంతో తల్లిదండ్రులు చాలా సంతోషిం చారు. తాము వ్యవసాయం చేస్తూ వారిని చదివించామని తెలిపారు. తండావాసులు వారిని అభినందించారు.

## ఎంపీడీవో మచ్చేందర్ కు ఘన సన్మానం
## సన్మానించిన ఎంపీపీ సుశీల రమేష్ నాయక్
## మండల కో- ఆప్షన్ అల్తాఫ్ బేగ్



**రాజాపూర్ :** మండల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మచ్చేందర్? ను శనివారం ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, మండల కో–ఆప్షన్ సభ్యుడు మీర్జా అల్తాఫ్ బేగ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. మండల ప్రజలకు అందుబాటులో మండల అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, మండల కో–ఆప్షన్ సభ్యులు మీర్జా అల్తాఫ్ బేగ్ ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయిలో మెరిసిన నెల్లికొండి రఘునాథ్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని నెల్లికొండి గ్రామానికి చెందిన రఘునాథ్ రెడ్డి అనే యువకుడు గురుకుల టీజీటీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు.ఇతని తండ్రి శేఖర్ రెడ్డి గ్రామంలోని వ్యవసాయ కూలిగా పనిచేస్తూ కుమారుడిని చదివించారు.గురుకుల టీజీటీ( సాంఘిక శాస్త్రం)లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించి ఉద్యోగాన్ని సాధించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.కష్టపడి చదివినందుకు ప్రభుత్వ ఉద్యోగం రావడం జరిగిందని రఘునాథరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులలైన వేళ



**మరికల్ మేజర్ న్యూస్:** గౌతమ్ మోడల్ హై స్కూల్లో విద్యార్థులే ఒక రోజు ఉపాధ్యాయులైన వేళ విద్యాబుద్ధులను నేర్పేటువంటి గురుతార బాధ్యతతో గురువులు నిర్వహించే క్రమశిక్షణ బాధ్యతను కొనసాగిస్తూ ఒక్కరోజు ఉపాధ్యాయులుగా కొనసాగించే తరుణంలో తరగతి గదులలో విద్యార్థులకు చాలా చక్కగా పాఠ్యపుస్కంలోని అంశాలను బోధించడం జరిగిందని గౌతమ్ మోడల్ హై స్కూల్ కరెస్పాండెంట్ రాజేందర్ రెడ్డి తెలిపారు. డి ఈ ఓ గా నవ్య. ఎంఈఓ గా నరసింహ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాధిక మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

## శివ స్వాములకు అన్నప్రసాదం



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల శివ స్వాములకు మున్ననూరు చెక్ పోస్ట్ దగ్గర బీక్ష (అన్న ప్రసాదం) కార్యక్రమం నిర్వహించిన కౌకుంట్ల మండల ప్రముఖ సామాజికవైత షేక్ అబ్దుల్ జాంగిర్ మరియు కుర్వ రవి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు ఎస్సై ఆర్ .శేఖర్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు శనివారం ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు.మండల పరిధిలోని గోప్య నాయక్ తండ కు చెందిన శంకర్ నాయక్ మన్నెవాగు నుంచి ,పల్లమర్రి గ్రామానికి చెందిన తెలుగు జనార్ధన్ అలియాస్ రాజు సమీపంలోని ఊక చెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### డాక్టర్ రాము



**పెబ్బేరు, మేజర్ న్యూస్ :** నేడు జరిగే పల్స్ పోలియోకార్యక్రమం విజయవంతం చేయాలని పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాము తెలిపారు ఉదయం ఏడు గంటలకు 0 నుండి 5 సంవత్సరాల బాలబాలికులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు అని చెప్పారు చిన్నారుల తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

### పశు వైద్య అధికారి డాక్టర్ నరేందర్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నటువంటి గాలికుంటు టీకాలను అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేందర్ అన్నారు మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్టూరు గ్రామంలో 216 పశువులకి టీకాలు వేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు 4న పిరట్వాన్పల్లి 5న ఉప్పునుంతల 6న రాయిచెడు 7న కంసాన్పల్లి కంసాన్పల్లి తండా 11న గువ్వలోనిపల్లి 12 జప్తి సద గోడు 13న కొరటికల్లు 14న మరిపల్లి 15న లతీపూర్ 16న ముల్గర పెద్దాపూర్ 18న పెనిమిళ్ళ సిబి తండా 19న లక్ష్మాపూర్ 20న అయ్యవారిపల్లి 21 న మామిళ్ళపల్లి సిబి తండా 22న విరాట్వాన్పల్లి 23న దాసర్లపల్లి 26న సూర్య తండా 27న దాసర్లపల్లి 28న తిప్పాపూర్ తిప్పాపూర్ తాండ 38న దేవదారి కుంట తండా ఉప్పరపల్లి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు గ్రామాల్లో పశు వైద్య అధికారులు వచ్చినప్పుడు పాడ్ రైతుల సకాలంలో వచ్చి టీకాలు వేయించుకోవాలని వారి వారన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారుల బాలకోటి కల్పన చెన్నయ్య ఎండి అబీబ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ శశికళ పల్స్ పోలియో కార్యక్రమం గురించి అవగాహన కల్పించుటకు, పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జండా ఊపి పల్స్ పోలియో కార్యక్రమం ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు ,నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పల్స్ పోలియో కార్యక్రమం గురించి నినాదాలు ఇస్తూ పాత బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగించి ప్రజలకు పల్స్ పోలియో కార్యక్రమం గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, జోగులాంబ గద్వాల జిల్లాలో 0 - 5 సంవత్సరాల పిల్లలు దాదాపు 70,514 ఉన్నారని వీరందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం పల్స్ పోలియో బూత్ కార్యక్రమం ఉంటుందని ఆరోజు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు 0 - 5 సంవత్సరాల పిల్లలకి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 4, 5వ తేదీల్లో వైద్య సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్లు ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో 448 పల్స్ పోలియో బూతులు, 899 బృందాలు, 1792 బృందం సభ్యులు, 42 పల్స్ పోలియో రూటు సూపర్వైజర్లు,13 ట్రాన్సిట్ పాయింట్లు, 12 మొబైల్ టీంలు, 94 మైగ్రేటరీ మరియు హైరిస్క్ సైట్స్, ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్లు స్రవంతి, ఇర్షాద్, రాజు, మాధుర్య, రాధిక, రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కే. మధుసూదన్ రెడ్డి, రామకృష్ణుడు, నరేంద్రబాబు, తిరుమలేష్ రెడ్డి,వరలక్ష్మి, శివన్న వెంకటేష్, శ్యాంసుందర్, మక్సుద్, వినీత్, కృష్ణ హనుమంతు, అబ్రహం , నరసింహ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

### - విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**పానగల్,మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. శనివారం పానగల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేష్ ని కలెక్టర్ ప్రశ్నించగా ఎందుకు ఆయన స్పందిస్తూ 78 మంది విద్యార్థులకు గాను ఎవరూ గైర్హాజర్ కాలేదని చెప్పారు.



**ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక సందర్శన :** పానగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాటశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం జరుగుతుండడంతో కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు, కార్యక్రమంలో ఎం.ఈ.ఓ లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అగ్నిప్రమాదంలో గుడిసె దగ్గం- నిరాశ్రయులైన కుటుంబం

### ఆర్థిక సాయం అందించిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్





**లింగాల, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదంలో తాము నివాసముంటున్న గుడిసె పూర్తిగా కాలిపోయి కట్టుకున్న బట్టలతో వీధిన పడ్డ కుటుంబ దీన స్థితిని తెలుసుకున్న మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు శనివారం కోమటికుంట గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబానికి ఆపన్న హస్తం అందిస్తూ ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని కోమటికుంట గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో తోకల శ్రీనుకు చెందిన గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయింది. సంఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వంట సామాగ్రి ,బట్టలు, నిత్యవసర వస్తువులు, తిండిగింజలు పెట్టెలో దాచిపెట్టిన బంగారు, వెండి వస్తువులు అగ్నికి పూర్తిగా బూడిద కాగా సుమారు రెండున్నర లక్షల ఆస్తి నష్టం సంభవించింది. కట్టుబట్టలతో రోడ్డుమీద పడ్డ బాధిత కుటుంబం గూర్చి తెలుసుకున్న మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణసాయంగా 5 వేల రూపాయలు, 50 కిలోల బియ్యం, బట్టలు, దుప్పట్లు, తాత్కాలిక గుడిసె కోసం కవరు తదితరు వాటిని అందించి తన ఉదారత చాటుకున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో ప్రభుత్వపరంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. సంఘటన స్థలానికి ఆర్ ఐ అనిల్ సందర్శించి పంచనామా నిర్వహించారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### - డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు



వనపర్తి వైద్య విభాగం, మేజర్ న్యూస్ : పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసులు సూచించారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,నర్సింగ్ కళాశాల విద్యార్థులతో పోలియో చుక్కలా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓశ్రీనివాసులుజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత సమాజాన్ని కొనసాగించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని విజ్ఞప్తి చేసారు.ఆదివారం నిర్వహించే పోలియో చుక్కల ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో 54,456 మంది పిల్లలను గుర్తించామని, వీరందరికీ 339 కేంద్రాలలో, 1356 నుండి వైద్య ఆరోగ్య సిబ్బంది తో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 122 హైరిస్క్ ప్రాంతాలలోని పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్నిచేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిమళ,మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మధు,బాలస్వామి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ జీ, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## యం.వి.యస్.లో ఓటర్ నమోదుపై అవగాహన




**మహబూబ్ నగర్ విద్యాభిభాగం మేజర్ న్యూస్ :** యన్.యస్.యస్ అధ్వర్యంలో ప్రభుత్వ యంవియస్ కళాశాలలో శనివారం ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సూచన మేరకు కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి మాట్లాడుతూ, 18 ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరిని నమోదు చేయించాలని ,మీ గ్రామాలలో ప్రతి యన్.యస్ .యస్ విద్యార్థి ప్రచారం చేస్తూ ,గృహాలను సందర్శించి వారిని కనుక్కొని 18 యేళ్లు దాటిన వారిని నమోదు చేయించాలని లేదా వారి పూర్తి వివరాలను వ్రాసుకొని తీసుకురావాలని యన్.యస్.యస్ వాలంటీర్స్ కు సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి, యన్.యస్యస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి స్వరూప, నిరంజన్ గౌడ్, నాగరాజు ఖాదర్ వలీ,బాలరాజు, వీణ వాలంటీర్స్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757